
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.8 । కనిష్ఠం 18.5



మానవ హక్కులపై అవగాహన

కామారెడ్డి రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలో మానవ హక్కుల సహాయ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్ సలీం మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు షబాన, రమణారెడ్డి, అనిత, శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్‌రెడ్డి, జమున, సిద్ధిరాంరెడ్డి, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

సండే స్పెషల్ SUNDAY SPECIAL



అనగనగా.. ఒక పులి

జిల్లా అడవుల్లో ఉందా..? దాటి వెళ్లిందా..?

- కదలికలపై స్పష్టత కరువు
- రెండు వారాలైన ఆచూకీ లేని వ్యాఘ్రం
- ట్రేసింగ్ కెమెరాలకు చిక్కని పరిస్థితి
- మాచారెడ్డి, సిరికొండ, కామారెడ్డి, సిరిసిల్ల అడవుల్లోనే ఉన్నట్టు అంచనా
- కొనసాగుతున్న ఫారెస్ట్ పెట్రోలింగ్ బృందాల గాలింపు
- భయాందోళనలో అటవీ ప్రాంత సమీప గ్రామస్థులు
- 5 నెలలుగా మహారాష్ట్రలోని కవ్వాల్ నుంచి కామారెడ్డి వైపు పెద్దపులి
- 40 ఏళ్ల తర్వాత జిల్లాలో టైగర్ కదలికలు
- తోడు కోసమా.. దారి తప్పివచ్చిందా..?

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కలకలం సృష్టించిన పెద్దపులి సంచారం అటవీ ప్రాంత ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. అటవీ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. జిల్లా అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులి జాడ లేదు. పులి కోసం అటవీ ప్రాంతాల్లో ట్రేసింగ్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినా కెమెరా కంటికి మాత్రం చిక్కడం లేదు. దీంతో పెద్దపులి జిల్లాలో ఉందా.. లేక పరిధి దాటి వెళ్లిందా అనే దానిపై స్పష్టత రావడం లేదు. కానీ మాచారెడ్డి, కామారెడ్డి, సిరికొండ, సిరిసిల్ల అటవీ రేంజ్ ప్రాంతాల్లోనే పెద్దపులి సంచరిస్తోందని అటవీ అధికారులు చెబుతున్నారు. 40 ఏళ్ల తర్వాత ఉమ్మడి జిల్లాలో పెద్దపులి కదలికలు చర్చనీయాంశంగా మారాయి.

\- కామారెడ్డి, ఆంధ్రజ్యోతి



ఉమ్మడి జిల్లా అటవీ ప్రాంతంలో పెద్దపులి ఆచూకీ కోసం గాలిస్తున్న అధికారులు

వివరాలు 7వ పేజీలో...



భిక్కనూరు సిద్ధార్థ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

సిద్ధార్థ పాఠశాలలో వంటకాల గుమగుమలు

- 60 రకాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్

భిక్కనూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్ధార్థ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో 60 రకాల వంటకాలను సిద్ధం చేసుకుని వచ్చి స్టాళ్ల వద్ద ప్రదర్శించారు. ఈ మేరకు పాఠశాల ఆవరణ వంటకాలతో గుమగుమలాడింది. అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ చిన్నారులు ఇటీవలి కాలంలో జంక్‌ఫుడ్‌కు ఎక్కువగా అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నారని, జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలు తమ పాఠశాల విద్యార్థులకు తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మీనాక్షి నటరాజన్‌తో ఎమ్మెల్యే సమీక్ష చేస్తున్న దృశ్యం

జనహిత పాదయాత్ర విజయానికి సర్వత్రా కృషి

- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

సదాశివనగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర జిల్లాలో విజయవంతం చేయడానికి అన్ని విధాల కృషి చేస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా పాదయాత్రలో భాగంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, బాన్సువాడ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డితో కలిసి మీనాక్షి నటరాజన్‌తో మాటామంతి నిర్వహించారు. జిల్లాలో పార్టీ పరిస్థితి నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల మనోభావాలను ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాగౌడ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



టూరిజం అధికారులతో సమావేశమైన కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

నిజాంసాగర్ ప్రాజెక్టును ఏకో టూరిజంగా అభివృద్ధి చేయాలి : కలెక్టర్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద రూ.9.98 కోట్లతో ఏకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని టూరిజం కార్పొరేషన్ అధికారులను కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో టూరిజం కార్పొరేషన్ అధికారులతో శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.9.98కోట్లను మంజూరు చేసిందన్నారు. ప్రాజెక్టు వద్ద ఇప్పటికే 12.30 ఎకరాల భూమిని టూరిజం అభివృద్ధికి సేకరించడం జరిగిందన్నారు. గుర్తించిన ఆ స్థలాలను వెంటనే భూమిని చదును, పిచ్చిమొక్కల తొలగింపు పనులను త్వరగా పూర్తి చేసి ఏకో టూరిజంలో భాగంగా డీలక్స్ రూమ్, సూట్‌రూమ్‌లు, యోగా సెంటర్, రెస్టారెంట్ తదితర సౌకర్యాల నిర్మాణాలకు శంకుస్థాపనలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డీఈ విద్యాసాగర్, ఏఈ సోహెల్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

గడువు తీరిన మందులను ఇవ్వొద్దు

కామారెడ్డి రూరల్: గడువు తీరిన మందులను రోగులకు ఇవ్వొద్దని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ వైద్యులకు సూచించారు. కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి పరిధిలో గల క్యాసంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. రక్త పరీక్షల, మెడిసిన్ గదులను పరిశీలించారు. వర్షకాలంలో అధికంగా ఉపయోగపడే జ్వరం, విరేచనాలు, దగ్గు, జలుబు తదితర వ్యాధుల మందులను అందుబాటులో ఉంచాలన్నారు.



అర్ధాంతరంగా నిలిచిపోయిన సమీకృత మార్కెట్ భవనం

రూ.లక్షలు వెచ్చించారు..
లక్షణంగా వదిలేశారు!

- ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాని కామారెడ్డి సమీకృత మార్కెట్ నిర్మాణం
- గాంధీగంజ్‌లో రూ.7.20 కోట్లతో నిర్మాణం పనులు ప్రారంభం
- నిధులు లేక, బిల్లులు మంజూరు కాక నిలిచిపోయిన పనులు
- రోడ్లపైనే కూరగాయల అమ్మకాలు
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, ప్రజలు

కామారెడ్డి రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం సమీకృత మార్కెట్ భవనాన్ని నిర్మించేందుకు పనులు చేపట్టారు. గాంధీగంజ్‌లో రూ.7.20కోట్ల నిధులతో సమీకృత మార్కెట్ పనులను ప్రారంభించారు. లక్షల్లో నిధులు వెచ్చించి పనులు చేపట్టారు. పిల్లర్ల నిర్మాణం చేపట్టి లక్షణంగా వదిలేశారు. ఈ పనులు నిలిచిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తోంది. సమీకృత మార్కెట్ భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో అటు కూరగాయల వ్యాపారులు, ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ పనులకు ప్రధాన అడ్డంకి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, పనులు చేపట్టిన వాటికి సకాలంలో బిల్లులు చెల్లింపు కాకపోవడమే కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నిర్మాణం పనులకు నిధులు కేటాయించి పూర్తి చేసి సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని కూరగాయల వ్యాపారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అసంపూర్తిగా పనులు

కురగాయలతో పాటు చేపలు, మటన్ మార్కెట్లు అన్నీ ఒకే చోట ఉండాలన్న ఉద్దేశ్యంతో గత ప్రభుత్వ హయాంలో కామారెడ్డిలోని గాంధీగంజ్‌లో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులు పిల్లర్లకే అసంపూర్తిగా ఆగిపోయాయి. ప్రస్తుతం సమీకృత మార్కెట్ భవనం, వాహనాల పార్కింగ్‌కు, చెత్తవేయడానికి అడ్డాగా మారింది. ఉపయోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు సైతం అడ్డాగా మారిందని గత ఆరు నెలల క్రితం ఓ వ్యక్తి ఇదే భవనంలో హత్యకు గురయ్యారు.

రోడ్లపై కూరగాయల విక్రయాలు

కూరగాయలు, చేపలు, మటన్ విక్రయాలకు గాంధీగంజ్‌లో సమీకృత మార్కెట్ భవన నిర్మాణం పనులు మధ్యలో నిలిచిపోవడంతో రైతులు, వ్యాపారులు రోడ్లపైనే కూరగాయలు విక్రయించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. కామారెడ్డిలో రైతు బజారులు ఉన్నా సౌకర్యాలు లేక నిరుపయోగంగానే మారుతున్నాయి. కనీసం సమీకృత మార్కెట్ భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వ్యాపారులు కోరుతున్నారు. కామారెడ్డి పట్టణంలో కూరగాయల విక్రయానికి ప్రత్యేక ప్రాంతం లేకపోవడంతో రైతులు కొత్త బస్టాండ్ సమీపంలో సీఎస్ఐ గ్రౌండ్, రోడ్లపై విక్రయిస్తున్నారు. గాంధీగంజ్‌లో చాలీచాలని ఓ ఇరుకు ప్రాంతంలో కూరగాయలు, చేపలు, మటన్ మార్కెట్ కొనసాగుతోంది. ఈ ప్రాంతంలో మున్సిపాలిటీ నుంచి ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. అయినప్పటికీ రైతుల నుంచి తైబజార్ పేరిట అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

దోస్త్ మేరా దోస్త్

- స్నేహం.. దేవుడిచ్చిన వరం
- కష్టసుఖాల్లో పాలు పంచుకునేది స్నేహితులే..
- స్నేహితుల మధ్య స్వార్థం ఉండొద్దు
- ఒకరి బాధలను ఒకరు అర్థం చేసుకుంటారు
- నేడు స్నేహ దినోత్సవం

ఐఫోన్‌లో వెర్షన్లు మారిపోతున్నాయి.. వాట్సాప్‌లో అప్‌డేట్స్ వచ్చి చేరుతున్నాయి.. ఫేస్‌బుక్ ఫేడవుట్ అవుతోంది.. ఇన్‌స్టాగ్రామ్ దూసుకెళ్తోంది... నిన్నటి రోజు నేడు కనుమరుగవుతోంది. ఎన్ని ట్రెండ్‌లు మారినా.. మారనిది ఫ్రెండు ఒక్కడే! స్నేహమంటే ఇద్దరు మనుషులు.. రెండు మనసుల మధ్య అనుబంధాల వారధి. సరైన ఫ్రెండ్ ఉంటే.. సంతోషాలకు చిరునామా దొరికినట్టే. కాలేజీ క్లాసులో పక్క బెంచీ అమ్మాయి.. ఆఫీసులో సహోద్యోగితో అల్లుకున్న బంధం.. సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలు కలబోసుకున్న వైనం.. స్నేహం ఎక్కడైనా మొగ్గ తొడగొచ్చు. అది పూవై విచ్చుకొని సౌరభాలు వెదజల్లితే జీవితాంతం భరోసానిచ్చే నేస్తం దొరికినట్టే. సరదాలను చేరువ చేస్తూ.. బాధల్ని దూరం తరిమేస్తూ జీవితానికో పరమార్థం కల్పిస్తారు. ఈ దోస్త్‌ల ముందు ఎన్ని ఆస్తులున్నా పనికిరావు.



కామారెడ్డి, బాన్సువాడ టౌన్, పెద్దకొడప్‌గల్, బీర్కూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): సృష్టిలో అమ్మ ప్రేమది మొదటి స్థానమైతే...స్నేహానిది రెండో స్థానం. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరికీ స్నేహితులు ఉంటారు. సమాజంలో అమ్మ తరువాతి స్థానం స్నేహానిదే. అమ్మ తన బిడ్డల కోసం సర్వం త్యాగం చేస్తే స్నేహం తన మిత్రుల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమవుతారు. స్నేహం భగవంతుడు ప్రసాదించిన వరం. ఈ సృష్టిలో తోబుట్టువులు, బంధువులు లేనివారు ఉండవచ్చు కానీ స్నేహితులు లేని వారు మాత్రం ఉండరనేది జగమెరిగిన సత్యం.

(మిగతా 8వ పేజీలో)



డీఈవోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రత్యేక అవసరాల పిల్లలకు సౌకర్యాలు కల్పించాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 2: (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో రాజును ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రత్యేక ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలు, ప్రత్యేక అవసారాలపై చర్చించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులకు ప్రతీనెల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పదోన్నతులు జీవో సర్వీస్ పద్ధతిలో కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నాగరాజు, సంజీవ్, శ్రీనివాస్, శ్యామల, అమీద్, అనిల్, రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

కామారెడ్డిరూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి పట్టణంలో గోసంగి కాలనీ, ఇందిరానగర్, హరిజనవాడలో కొత్త రేషన్‌కార్డులను లబ్ధిదారులకు షబ్బీర్‌అలీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. పది సంవత్సరాల నుంచి రేషన్‌కార్డుల కోసం పేదలు నిరీక్షిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. సన్న బియ్యం పంపిణీ భారత దేశ చరిత్రలో రికార్డుగా నిలిచిందన్నారు. బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పంపించిందన్నారు. బీసీ రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ నిర్వహిస్తుందన్నారు.

రెండో ఫేజ్‌లో స్థలం లేనివారికి ప్లాటుతో పాటుగా రూ.5లక్షలు అందజేస్తాం

భిక్కనూరు: ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందని, రెండవ ఫేజ్‌లో స్థలం లేనివారికి ప్రభుత్వమే ప్లాటు ఇవ్వడంతో పాటుగా ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు అందజేస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. శనివారం భిక్కనూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరైనా నూతన రేషన్‌కార్డులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో విద్యకు, వైద్యానికి, పింఛన్లకు, ఇలా చాలా వాటికి పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన అన్నింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఎంఈవో రాజ్‌గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

- ఎస్పీ రాజేష్ చంద్ర



మాట్లాడుతున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భిక్కనూరు, మాచారెడ్డి మండలాల్లో దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నిందితుల నుంచి సుమారు రూ.15.80లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని డీపీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు. ఈ నెల 25న భిక్కనూరు మండలం జాతీయ రహదారి సమీపంలో రెడ్ మిక్స్ ప్లాంటుపై కొందరు దొంగలు దాడి చేసి ఆ ప్లాంటులోని సొత్తును దోచుకెళ్లారు. అదే విధంగా జూలై 27న భిక్కనూరు మండలంలోని తలమడ్ల శివారులో గల ఓ ప్రైవేటు కంపెనీలో దొంగతనానికి పాల్పడ్డారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. కామారెడ్డి ఏఎస్పీ చైతన్యారెడ్డి పర్యవేక్షణలో భిక్కనూరు సీఐ, సీసీఎస్ సీఐ మరికొందరు సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో ఆరుగురిని అనుమానితులుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. భిక్కనూరు మండలంలో రెండు చోట్ల దొంగతనానికి పాల్పడింది వారేనని ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ఆరుగురు గతంలో మాచారెడ్డి పోలీసు స్టేషన్ పరిధిలో నాలుగు దొంగతనాలకు పాల్పడ్డారు. వీరిపై కేసు నమోదు రిమాండ్‌కు తరలించామన్నారు. ఇందులో ఐదుగురు నెరాస్తూ అంతరాష్ట్ర దొంగల ముటగా గుర్తించామన్నారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన తానే అలీ, బీర్జేష్ అలీ, సల్మాన్, మహ్మద్ సమీర్, అసహాన్ ఖాన్‌లు ఉన్నారు. వీరంత కామారెడ్డి హైదరాబాద్ పరిధిలో ఐసిక్రిమ్‌లు అమ్ముకుంటు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఎస్పీ వివరించారు. నిందితుల వద్ద నుంచి రూ.15.80లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. సోషల్ మీడియా యాప్‌లను ఉపయోగించుకొని అమాయకులను మోసపూరితంగా వలలో వేసి డబ్బులు వసూళ్లు చేస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. ఈ కేసులో కామారెడ్డి సిరిసిల్లా జిల్లాలకు చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామన్నారు.

మహంతం శివారులో దూడను చంపిన చిరుత



గేదె దూడ కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

నవీపేట,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహంతం శివారులో శుక్రవారం రాత్రి గేదె దూడపై చిరుత పులి దాడి చేసి చంపి తినేసింది. గ్రామ శివారులోని పంట పొలంలో ఉన్న షెడ్డులో ఒక వైపున గేదెలు కట్టి వేసి ఉండగా షెడ్డు పైపుకు దూడను కట్టి ఉంచారు. స్థానిక రైతు మ్యాకల లక్ష్మణ్‌కు చెందిన గేదెలు, దూడలు రోజువారిగానే షెడ్డు సమీపంలో కట్టివేసి ఉంచారు. ఉదయం వచ్చి చూసే సరికి షెడ్డు స్తంభానికి కట్టి ఉన్న గేదె దూడ చనిపోయి ఉంది. దూడ పొట్ట భాగాన్ని చీల్చి చిరుత పులి చంపి తినేసింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సెక్షన్ ఆఫీసర్లు జహూర్, ఖుత్బుద్దీన్, బీట్ ఆఫీసర్ సుధీర్, వెటర్నరీ వైద్యులు నరేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతి చెందిన గేదె దూడకు సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. మహంతం శివారులో చిరుత పులి సంచరిస్తున్నందున రాత్రిపూట ఒంటరిగా ఎవరు బయటకు వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు సూచించారు. చిరుత పులిని బంధించడానికి బోనును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. చిరుత పులి దాడి చేసిన స్థలానికి సమీపంలోనే మోకన్‌పల్లి కస్తూర్బా పాఠశాల ఉన్నందున చిరుత పులిని బంధించడానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

● సిరన్‌పల్లి శివారులో చిరుత పులి సంచారం

మండలంలోని సిరన్‌పల్లి శివారులో శనివారం ఉదయం చిరుత పులి సంచరించిందని స్థానికులు తెలిపారు. స్థానిక మామిడి తోట సమీపంలో చిరుత పులి సంచరించినట్లు స్థానికులు పేర్కొన్నారు. గత వారం రోజులుగా చిరుత పులి ఇదే ప్రాంతంలో సంచరిస్తున్నందున వెంటనే చిరుత పులిని బంధించాలని స్థానికులు అటవీశాఖ అధికారులను కోరారు.

మేకపై చిరుత దాడి..?

సిరికొండ: సిరికొండ మండలం హుస్సేన్‌నగర్ గ్రామ శివాలరులోని బొగ్గులకుంట వద్ద మేత మేస్తున్న మేకపై చిరుత దాడి చేసి చంపినట్లు గడ్కోల్ గ్రామస్తులు అనుమానిస్తున్నారు. గడ్కోల్ గ్రామా నికి చెందిన మనోజ్ అనే వ్యక్తికి చెందిన మేకలను కూలీకి వచ్చిన వ్యక్తి మేత కోసం మేకలనుహుస్సేన్‌నగర్ శివారులోని బొగ్గులకుంట ప్రాంతానికి తీసుకెళ్లాడు. అయితే అక్కడ మేకలు, గేదెలు మేస్తున్నాయని, మేక ఒకటి పడి పోవడంతో మేకలు మేపుతున్న వ్యక్తి చిరుత దాడి చేయడం వల్లే చని పోయిందని యజమాని మనోజ్‌కు మేకలకాపరి సమాచారం అందించాడు. మేకపై చిరుత దాడి చేయడం వల్లె అది చనిపోయిందని అటవీ శాఖ అధికారులకు మనోజ్ సమాచారం ఇవ్వడంతో గడ్కోల్ బీట్ అధికారి దిలీప్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించాడు. చిరుత పాద ముద్రల కోసం మేకల కాపిరిని పట్టుకుని పరిసరా ప్రాంతంలో తిరిగి చూసిన ఎక్కడ చిరుత పాదముద్రల ఆనవాల్లు కూడ కనిపించలేవని బీట్ అధికారి దిలీప్ చెప్పారు. మేకుకు మాత్రం చిన్న గాయం వుందని అది చిరుత కొరికినట్లు లేదని ఆయన చెప్పారు. ఈ సమాచారాన్ని రేంజ్ అధికారి దృష్టికి తీసికెళ్లినట్లు ఆయన చెప్పారు.

హాస్టళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

● మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ

బోదన్,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): హాస్టళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ హాస్టళ్లను ఆయన సందర్శించారు. ప్రభుత్వ హాస్టళ్ల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



గడ్డం కృష్ణ (ఫైల్)

సుభాష్‌నగర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి):ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని గడ్డం కృష్ణ (31) వ్యక్తి మృతి చెందాడు. జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి సమయంలో వేణుకిషన్ మాల్ నుంచి బస్వాగార్డెన్ వైపు బైక్‌పై వెళ్తున్న కృష్ణకు ఎదురుగా మరో బైకు వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు నాల్గవటౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడి తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గాంధారి, ఆగష్టు 02(ఆంధ్రజ్యోతి):మండలంలోని మాధవపల్లి గ్రామానికి చెందిన ఈకే భాస్కర్‌రావు(37) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడు బ్కార్ రావు ద్విచక్రవామానంపై వెళ్తుండగా ఎదురుగా మాధవపల్లి వైపు నుంచి వస్తున్న ఆటో డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చి గంధారి శివారులో గల పెట్రోల్‌బంక్ దగ్గరలో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో భాస్కర్‌రావు తలకు, చాతికి, ముక్కుకు, ఇతర ప్రదేశాలలో తీవ్రగాయాలు కాగా నిజామాబాద్‌లో పొందుతున్నాడ. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు గాంధారి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించిన సీఐ

బీర్కూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం రాత్రి రెండు ఇళ్ళల్లో చోరి జరిగిన విషయం తెలిసిందే. అయితే శనివారం బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య బీర్కూర్‌కు విచ్చేసి చోరీ జరిగిన ఇళ్లకు వెళ్లారు. చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. అక్కడే ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం సభ్యులు చేరుకుని వేలిముద్రలను సేకరించారు. బాధితులు విజయ లక్ష్మి , అంజమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. విజయ లక్ష్మి ఇంట్లో 20 తులాల వెండి, నాలుగు గ్రాముల బంగారం, అంజమ్మ ఇంట్లో రెండు వేల నగదు చోరికి గురైనట్లు పోలీసులు తెలిపారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

గ్రామ కార్యదర్శిపై చేయి చేసుకున్న మహిళ

మోపాల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంచిప్ప గ్రామ కార్యదర్శి శ్యామ్‌కుమార్‌పై అదే గ్రామానికి చెందిన పర్వీంద్ బేగం ఎంపీడీవో కార్యాలయంలో చేయి చేసుకున్నట్లు కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుశ్మిత తెలిపారు. కార్యదర్శి మరణ ధ్రువపత్రం ఇవ్వడం లేదని ఆగ్రహించిన పర్వీంద్ బేగం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అందరి ముందు చేయి చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. పర్వీంద్ బేగం భర్త ఇటీవల మరణించాడు. మొదటి భార్య హైదరాబాద్‌లో నివాసం ఉంటుంది. పర్వీంద్ బేగం రెండవ భార్య కావడంతో తన భర్త మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వొద్దని మొదటి భార్య గ్రామ కార్యదర్శికి చెప్పడంతో ఇవ్వడంలో జాప్యం జరగడంతో రెండో భార్య ఎందుకు ఇవ్వడం లేదని చేయిచేసుకుందని పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నాడు. కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవీపేట,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి):మండలంలోని నాళేశ్వర్ వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను శనివారం పట్టుకోవడం జరిగిందని ఎస్‌ఐ వినయ్ తెలిపారు.స్థానిక వాగులో కొంతమంది అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం అందగా శనివారం ఉదయం వాగు నుండి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.అక్రమంగా ఇసుకతవ్వకాలు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌ఐ హెచ్చరించారు.

జనహిత పాదయాత్రకు విశేష స్పందన

● వివిధ మండలాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కర్యకర్తలు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మీనాక్షి నటరాజన్



మక్కవడలను తింటున్న మీనాక్షి,మహేష్‌కుమార్ గౌడ్

ఆర్మూర్/ఆర్మూర్‌టౌన్,ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలో శనివారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఇన్‌చార్జి మీ నాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ చేపట్టిన జనహిత కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిం ది. వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఆర్మూర్ పట్టణం లోని ఆలూర్ రోడ్డు వద్దకు చేరుకున్న ఏఐసీసీ రాష్ట్రఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆలూర్ రోడ్డులో జెండాను ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతం, వందేమాతరం ఆలపించిన అనంతరం కాశబుగా హనుమాన్ గల్లీ, పెద్దబజార్, శివాజీ చౌక్, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా పెర్కిట్‌కు పాదయాత్ర చేరుకుంది. కాశీ హనుమాన్ గల్లిలో కొద్దిసేపు ప్రజల సమస్యలను విని పరిష్కరిస్తా మని హామి ఇచ్చారు. పాదయాత్ర మార్గంలో పలుచోట్ల పెద్ద ఎత్తున బాణసంచ కాల్చారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఆర్మూర్ నియో జకవర్గ ఇంచార్జి వినయ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు అభివాదం చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మానాల మోహ న్‌రెడ్డి డప్పులు వాయించి కార్యకర్తలను ఉత్తేజపరిచారు.

పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేసిన బీజేపీ నాయకులు ..

ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనహిత పాదయాత్రను బీజేపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆలూర్ రోడ్డు నుండి ప్రారంభమైన పాదయాత్రను బీజేపీ నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని పాద యాత్రతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుందామని ప్రజలను మోసం చేయడాన్ని పాదయాత్రలు చేస్తున్నా రని బీజేపీ నాయకులు విమర్శించారు. పాదయాత్రను అడ్డుకున్న వారిని పోలీస్‌లు అరెస్టు చేసి మాక్లూర్ పో లీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్టు అయిన వారిలో బీజేపీ నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, మందుల బాలు, రమావత్ సురేష్ నాయక్, తదితరులున్నారు. ఈ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వాడవా డలో పోలీస్‌లను మోహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు చేపట్టారు. పాద యాత్రలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార చంద్రమోహన్, సాయిబాబా గౌడ్, ఇట్టెం జీవన్, రవిగౌడ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మక్కవడలు రుచికరంగా ఉన్నాయి

● మీనాక్షి నటరాజన్ , మహేష్‌కుమార్ గౌడ్

జక్రాన్‌పల్లి: ఆర్మూర్ జనహిత పాదయాత్రలో పాలొనేందుకు వెళ్తుండగా మండలంలోని అర్గుల్ గ్రామంలో పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహరాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ కొద్దిసేపు ఆగారు. అనంతరం మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్ మక్కవడలను అల్పాహారంగా ఆరగించారు. ఆరగించిన మక్కవడలు రుచికరంగా ఉన్నాయన్నారు. ఆర్మూర్ ప్రాంతంలో మక్కవడలకు ప్రత్యేకత ఉందని వారి వెంట ఉన్న కాంగ్రెస్ నాయకులు వారికి వివరించారు. వారి వెంట జక్రాన్‌పల్లి మాజీ జడ్పీటీసీ సూర్య సురేష్, మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు గోర్త రాజేందర్, సిరికొండ మాజీ జడ్పీటీసీ గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

సుభాష్‌నగర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ జనహిత పాదయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, అఖిల పక్ష నేతలను ముందస్తు అరెస్టులు చేసి ఆయా పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్, వివిధ పార్టీల నేతలను ఉదయం 4గంటల నుంచే అరెస్టులు చేస్తూ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. నగరంలోని బీఆర్ఎస్ ముఖ్యనేతలను ముందస్తుగా అరెస్టు చేసి నగరంలోని రెండో టౌన్, మూడవ, నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఉదయం నుంచి రాత్రి వరకు బీఆర్ఎస్ నేతలను పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ నేతలు సిర్పరాజు, ప్రభాకర్ రెడ్డి, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, చింతకాయల రాజు, అగ్గు సంతోష్, సదా నంద్, తదితరులు ఉన్నారు. అరెస్టయిన వారిని బీఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్ మధుసూదన్‌రావు, కో కన్వీనర్ డాక్టర్ పులిజైపాల్ కలిసి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని అన్నారు. ఆరు గ్యారంటీల హామీలను పూర్తిచేయకుండా ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్‌కు అదే ప్రజల ప్రశ్నిస్తే వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ పోలీసు పాలన నిర్వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు బుద్దిచెప్తారని అన్నారు. వెంట నే అరెస్టయిన నాయకులను బేషరతుగా విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.

నంది పేట:మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను శనివారం పోలీసులు మందస్తుగా అరెస్ట్ చేశారు. ఆలూర్, ఆర్మూర్ మండలాల్లో జనహిత పాదయాత్ర ఉండడం దీనికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రావడంతో పోటీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, నాయకులు సయ్యద్ హుస్సేన్, బాల గంగాధర్, దారం సురేష్, దేవేందర్, మనోజ్, రాము తధితరులు ఉన్నారు.

మాక్లూర్: కాంగ్రెస్ జనహిత పాతయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులను ముందస్తు అరెస్టు చేసి మాక్లూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ ఆలూర్ మండలం, ఆర్మూర్ టౌన్ ముఖ్య నాయకులను శనివారం ఉదయం 4 గంటలకు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే అక్రమ అరెస్టు చేస్తున్నారని వారు దుయ్యబడ్డారు.

మాక్లూర్: కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలాంటి ఆందోళన చేపట్టకముందే వారిని అరెస్టు చేయడం అక్రమమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక తమ పాలన వైఫల్యాలు భయటకు రాకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలపై ముందస్తు అరెస్టులు చేస్తున్నారని ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఇలాంటి తప్పులు కక్ష్యపూరిత చర్యలను తక్షణమే ఆపి అధుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు నందిపేట విద్యార్థుల ఎంపిక

నందిపేట, ఆగష్టు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఉజ్వల హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో పోటీల్లో విభాగంలో శ్రీవర్ధిని (6వ) , శ్రీనిధి రాజ్ (8వ) బంగారు పతకాలు సాధించారు. అలాగే అనిరుధ్ (9వ), అక్షర (8వ), నిహంత్ (9వ)లు సిల్వర్ మోడల్స్ సాధించారు. క్యాడెట్ విభాగంలో అబ్దుల్ గఫార్ (10వ), సిద్దూ నాయక్ (10వ), రిషిత్ రాజ్ (9వ), పూజిత (9వ)లు బంగారు పతకాలు సాధించగా మణికంఠ (10వ), నృషికేష్ (10వ)లు సిల్వర్ మోడల్ గెలిచారు. ఈ నెల 5, 6 తేదీలలో వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనభర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గోజూరి అరుణ్, వ్యాయామ ఉపాధ్యాయులు వికాష్, నవీన్, ఉపాధ్యాయులు తధితరులు అభినందించారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

బోధన్,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పెద్దిరెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు చెట్లుగా మారితే ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఐటీఐ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలంటూ కలెక్టర్‌కు వినతి

ముప్కాల్ , ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా ప్రభుత్వ స్థలంపై జరుగుతున్న వివాదంకు సంబంధించి పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ ముప్కాల్ పరిరక్షణ కమిటి సభ్యులు కలెక్టర్ విజయ్ కృష్ణారెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. దాదాపు 140 నుంచి 150 కుటుంబాల ఇంటి నంబర్‌లు తప్పిదాలు జరిగినాయని వాటిని సవరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిరక్షణ సమితి అధ్యక్షుడు నాయకుడు సంతోష్, శ్రీకాంత్‌యాదవ్, కట్ట మహేష్, కల్లు స్వామి, కట్ట గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ పంట కొనుగోలు పంటకు దళారి వ్యవస్థ లేదు

మోర్తాడ్ ,ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఆయిల్ ఫామ్ పంట సాగుకు మండలం లోని అన్ని గ్రామాల నేలలు అనుకూలంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి హరీష్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయిల్ ఫామ్ పండపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట కొనుగోలుకు రైతులు ఇబ్బందిపడే అవసరం లేదని దళారి వ్యవస్థ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో హరీష్‌కు మార్, ఉద్యాణవనశాఖ అధికారి రాజాగౌడ్, ఏఈవో శ్రీలత, కంపెనీ మేనేజర్ సాయికిరణ్, క్లస్టర్ అధికారి ప్రేమ్‌సింగ్, రైతులు పాల్గొన్నారు.

ఆర్మూర్ డిపోలో ప్రగతి చక్రం అవార్డు కార్యక్రమం

పెర్కిట్,ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం ప్రగతి చక్రం అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రీజనల్ మెనేజర్ జోష్న పాల్గొని మాట్లాడుతూ ఆర్మూర్ డిపోకు అత్యధిక ఆదాయం వచ్చినందున ప్రగతి చక్రం అవార్డు గ్రహితలు డిపో సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డిపోకు అత్యధిక ఆదాయం వచ్చినందున డిపో మేనే జర్ రవి కుమార్‌ను రీజనల్ మేనేజర్ జోత్న శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీవోటి పద్మజ, నిజామాబాద్ 1 డిపో మేనేజర్ సంపూర్ణ ఆనంద్, నిజామాబాద్ 2 డిపో మేనేజర్ ఎన్ సాయన్న, బోధన్ డిపో మేనేజర్ డి. విశ్వనాథ్, బాన్సువాడ డిపో మేనేజర్ సరితాదేవి, కామారెడ్డి మేనేజర్ కరుణశ్రీ, సిబ్బంది, అవార్డు గ్రహితలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

రెంజల్,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పండ్లను పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాలికల విద్యాలయంలో కేక్‌కట్ చేసి విద్యార్థులకు నోట్‌బుక్, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ప్రత్యేక అధికారిణి శ్యామల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన రైతులు

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైతు వేదికలో ప్రధాని నరేంద్ర మోదీ బీఎం కిసాన్ ఇన్‌స్టాల్‌మెంట్ డబ్బుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజయలక్ష్మీ, ఏవో హరిక్రిష్ణ, ఏఈవో అనూష, బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, మందుల బాలు, చిట్టి బాజన్న, శేషగిరి లింగం, ప్రశాంత్, జెస్సు అనిల్, పోల్కం వేణు, యుగేందర్, రైతులు పాల్గొన్నారు.

డిక్లరేషన్ల పేరిట రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

● బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

భీమ్‌గల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఎఇన్నకలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే రాజకీయ లబ్ధి పొందేందుకు పాదయాత్రలు, డిక్లరేషన్ పేరిట ప్రజలను మోసం చేస్తుందని ఇందులో భాగంగానే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జనహిత పాద యాత్ర పేరుతో ముందుకొచ్చారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డి పై విశ్వసనీయత కోల్పోయారని ఇది గుర్తు ఎరిగిన కాంగ్రెస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నిలను దృష్టిలో పెట్టుకుని మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారని కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల పై ముందుగా స్పష్టత ఇవ్వాలని కోరారు.ఎన్నికలకు ముందు టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్‌రెడ్డి రైతు డిక్లరేషన్ పేరిట వరంగల్ లో రాహుల్‌గాంధీని తీసుకువచ్చి ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇచ్చిన హామీలు జిల్లాలో రెండు లక్షల మూడువేల మంది రైతులు ఉండగా అందులో లక్ష మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని ఇంకా ఒకలక్ష మూడు వేల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. అలాగే ప్రజా పాలన పేరుతో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీకి చెందిన నాయకుల పాదయా త్రలు ఉంటే మరో పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంలో దురినమని కనుక అరెస్టు చేసిన నాయకులను బేషరత్తుగా విడుదల చేయాలని కోరారు.

పాదయాత్రకు తరలిన నాయకులు

మోర్తాడ్ , ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రకు శనివారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. సాయంత్రం వేల్పూర్ క్రాస్‌రోడ్డు వద్ద చేరుకొని పాదయాత్రలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, ఏలాల శ్రీనివాస్, పుప్పాల అశోక్, గడ్డం అశోక్, జైడి గంగారెడ్డి, గురువయ్య, మామిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: టీపీ సీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆలూర్ మండల కేంద్రం నుంచి చేస్తున్న పాదయాత్రకు ముప్కాక్, బాల్కొండ మండల కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు.

ఆర్ఆర్‌నగర్ సబ్‌సెంటర్లో వైద్యశిబిరం

కమ్మర్‌పల్లి, ఆగస్టు 2:(ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి ప్రామీక ఆరోగ్య కేంద్రం పరిధి లోని ఆర్ఆర్‌నగర్ ఆరోగ్య ఉపకేంద్రంలో శనివారం కమ్మర్‌పల్లి మండల వైద్యాధి కారి డాక్టర్ నర్సింహస్వామి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అంద జేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతు సీజనల్ వ్యాదులపట్ల అవగాన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుపర్‌వైజర్ ఆకుల మారుతి, ఎఎన్‌ఎంలు అరుణ,సనా, ఆశా వర్కర్‌లుశారద,పద్మ,శాంత,రాధ, ఆర్ఆర్‌నగర్ జీపీ కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

మాక్లూర్‌లో నీలినాలుక వ్యాధి నివారణ టీకాలు

మాక్లూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకల పెంపకం దారులు నీలినాలుక వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి రోహిత్ రెడ్డి తెలిపారు. పశుసంవర్ధక శాఖా ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ముత్యంపల్లి, అమ్రాద్, వడ్యాట్‌పల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిభిరాన్ని ఆయన ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉమమతాహేర్, సిబ్బంది కళ్యాణి, హైమాద్ పాషా, గంగాధర్, సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యాటన సందర్భంగా సీపీఐఎంఎల్ మాస్‌లైన్, పీడీఎస్‌యు నాయకుల ను ముందస్తు అరెస్టు చేయాడం అప్రజాస్వామికమని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు వి. ప్రభాకర్, బి. దేవారాంలు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ముత్తెన్న, బి. కిషన్, యు. రాజన్న, నికిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ కేటీఎస్ పాఠశాలలో మాక్‌పోలింగ్

ముప్కాల్,ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి):ఓటింగ్ విధానంపై, కౌంటింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఓ విద్యాసంస్థల జోనల్ మేనేజర్ సంపత్ కుమార్ సూచించారు. శనివారం బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్‌కర్తన్, సూపర్‌వైజర్ రాజేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ప్రారంభం కానున్న మండల సముదాయ కార్యాలయాలు

● పరిశీలించిన సబ్ కలెక్టర్



ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

మోస్రా,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): చందూర్, మోస్రా మండల కేంద్రాలలో ఆగస్టు 3వ తేదీన ఆదివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ(సీతక్క) చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానున్న చందూర్, మోస్రా మండల సముదాయ కార్యాలయ భవనాలు, మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై అదే విధంగా చందూర్ నుండి జలాల్‌పూర్ గ్రామం వరకు రోడ్డు పనులను ప్రారంభానికి భూమిపూజ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న విషయంపై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో చందూర్, మోస్రా మండలాల సంబంధిత అధికారులు, నాయకులతో మాట్లాడి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత కాంట్రాక్టర్‌కు మిగిలిన చిన్నచిన్న పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోస్రా రాజశేఖర్, చందూర్ తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీఓలు శ్రీనివాస్, మోస్రా నీలావతి, చందూర్, పంచాయతీ రాజ్ ఏఈ పవన్, మిషన్ భగీరథ ఏఈ సాత్విక, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సు దరఖాస్తులను వేగవంతం చేయాలి

రుద్రూరు: రెవెన్యూ సదస్సులో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తహసీల్దార్‌కు సూచించారు. శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రుద్రూర్ తహసీల్దార్ తారాబాయి, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్ నాయక్ ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి రూ.72 వేల ఆర్థిక సహాయం

ఏర్గట్ల, ఆగష్టు 2(ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లరాంపూర్‌లో 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విదార్థులు శనివారం తమతో పాటు చదువుకున్న నాగేంద్రనగర్‌కు చెందిన మిత్రుడు గాండ్ల రమేష్ మృతి చెందడంతో మిత్రుడి కుటుంబానికి మేమున్నామంటూ తన మిత్రులు ఏర్పాటు చేసుకున్న ఫ్రెండ్స్ హోప్ ఫౌండేషన్ ద్వారా మృతుడి కుటుంబానికి 72 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతే కాకుండా రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుక మారుతి, గుమ్మిడి దేవేందర్, గడ్డం శ్రీనివాస్, గోపిడి నవీన్, ఇప్ప శ్రీనివాస్, తోకల నవీన్‌లు పాల్గొన్నారు.

పోలీస్ బందోబస్తు మధ్య రైతు ద్యాగ రవి అంత్యక్రియలు

జక్రాన్‌పల్లి,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి):తనవిలువైన లక్షల భూమిని వేరేవారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారనే మనస్తాపంతో గుర్తు తెలియని పురుగుల మందు తాగు అర్గుల్ గ్రామానికి చెందిన రైతుద్యాగ రవి అంత్య క్రియలు శనివారం పోలీస్ బందోబస్తు మధ్య జరిగాయి.గ్రామంలో ఎలాంటిగొడు వలు జరుగకుండా ముందస్తుగా స్పెషల్ పార్టీ బందోబస్తును ఏర్పాటు చేశారు.ఎస్సైఎండి మాలిక్ రహ్మాన్ బందోబస్తున్న పర్యావేక్షిం చారు. రైతుద్యాగ రవి అంత్యక్రియలు ప్రశాం తంగా ముగియడంతో గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొందని గ్రామస్థులు తెలిపారు.

తల్లిపాలపై బాలింతలకు అవగాహన

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నలిని తల్లిపాలపై బాలింతలకు శనివారం అవగాహన కల్పించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించారు. రెండేళ్లలోపు చిన్నారులకు తల్లి పాల వల్ల వచ్చే పోషక విలువల గురించి ఆమె తెలియజేశారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, బాలితలు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల చట్టం అమలు చేయాలి

బోధన్,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్‌ల చట్టం అమలు కొరకు బీజేపీ కపట నాటకాన్ని వీడి చట్టం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ బోధన్ కార్యదర్శి శంకర్ గౌడ్, ఏరియా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, బాలయ్య, ఎల్లప్ప, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలి

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతీ వార్డులోని ప్రజలు చెత్తను మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలని వార్డు ఆఫీసర్ యుగేందర్ తెలిపారు. శనివారం మున్సిపల్ కమీషనర్ రాజు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 1, 16వ వార్డులలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించి సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తలు వహించాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడవద్దని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి

నిజామాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ మంత్రి, జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కుంట రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని సుదర్శన్ రెడ్డి నివాసంలో శనివారం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి జిల్లా అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తున్నారని, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.


సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి

ఉపాధి పనులను పరిశీలించిన ఎన్ఎల్ఎం బృందం

మద్నూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలం లోమేనూర్, ధోతి, ఈలేగావ్ గ్రామ పంచాయితీ ఎన్ఎల్ఎం (నేషనల్ లెవెల్ మానిటరింగ్) బృందం సభ్యులు 2022-23 నుంచి 2024 -25 వరకు ఉపాధిహామీ పథకం కింద పనులను పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మూడు సంవత్సరాలలో జరిగిన సీసీ రోడ్లు, పించన్లు, ఐకెపి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి పనుల వివరాలను స్థానిక ఏపీఓ పద్మను అడిగి తెలుసుకున్నారు. పనుల జరిగిన ప్రదేశానికి వెళ్లి పనుల వివరాలు నిధులు పనుల నాణ్యతను పరిశీలించి ఫొటోలను అప్లోడ్ చేశారు. ఎన్ఎల్యం బృందం సభ్యులు సుధాకర్ రెడ్డి, లోహిత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా పరిశీలించారు.


ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న బృందం సభ్యులు

గుర్రంపై ఆంజనేయ స్వామి విగ్రహం ఊరేగింపు

▸▸ పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం

గాంధారి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో శనివారం వీరహనుమాన్ ఆలయం నుంచి గుర్రంపై ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు దేవుని ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రతఈ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురవాలని దేవుడిని గుర్రంపై హనుమాన్ ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం శ్రావణమాసంలో ఈ దేవుని ఊరేగింపు చేయడం గౌరారం గ్రామంలో ఆనవాయితీగా వస్తుందని ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతామని మాజీ సర్పంచ్ శంకర్ అన్నారు. ఈ ఊరేగింపు భజన, ప్రత్యేక పూజల నడుమ ఊరేగింపుతో దేవుడిని తీసుకువస్తారు. అనంతరం ఆఆలయ ఆవరణలో గ్రామస్థులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముదెల్లి సింగిల్ విండో చైర్మన్ సాయిరాం, శంకర్, తూము అంజయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.


గుర్రంపై దేవుడిని ఎదురుకొస్తున్న గ్రామస్థులు.

అనగనగా.. ఒక పులి..

(5వ పేజీ తరువాయి)

సండే స్పెషల్ SUNDAY SPECIAL

మహారాష్ట్రలోని కవ్వాల్ అటవీ ప్రాంతం నుంచి ఆదిలాబాద్ జిల్లా అసిఫాబాద్, జగిత్యాల మీదుగా రెండు నెలల క్రితం సిరిసిల్ల అటవీ ప్రాంతంలో తిరుగుతున్న పెద్దపులి (ఎస్12) ఆచూకిని అటవీ అధికారులు గుర్తించారు. గత ఐదు నెలలుగా మహారాష్ట్ర నుంచి తెలంగాణాలోని పలు జిల్లాల మీదుగా ప్రయాణి సాగిస్తోంది. 10 రోజుల కిందట నిజామాబాద్‌లోని సిరికొండ అటవీ ప్రాంతం లో తండా ప్రజలకు కనిపించింది. అక్కడి నుంచి రామారెడ్డి, మాచారెడ్డి అటవీ ప్రాంతం లోకి పులి వచ్చింది. రామారెడ్డి మండలం రెడ్డి పేట స్కూల్ తండా పరిధిలో రెండు ఆవులపై దాడి చేసిన ఘటనతో వెలుగులోకి వచ్చింది.



జిల్లా అటవీ ప్రాంతలో పెద్దపులి ఆచూకీ కోసం సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న అధికారులు

స్కూల్ తండాలో వెలుగులోకి..

రామారెడ్డి మండలం రెడ్డిపేట్ స్కూల్ తాండ అటవీ ప్రాంతంలో మొదట ఆవుపై దాడి చేసిన పెద్దపులి.. మరుసటి రోజు మరో ఆవు కళేబరాన్ని తినడానికి రావడంతో స్థానికంగా ఉండే కొందరు విష ప్రయోగం చేశారని ప్రచారం జరిగింది. ఈ రెండు ఘటనలతో అటవీ ప్రాంతాల్లో సంచరిస్తుండడం.. అటవీ ప్రాంతాల్లో పులి పాదముద్రలను గుర్తించడంతో వ్యాఘ్రం ఉనికిపై అటవీ అధికారులు నిర్ధారణకు వచ్చారు.

అప్రమత్తంగా అటవీ సిబ్బంది

ఉమ్మడి జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులి కోసం అటవీ అధికారులు గాలిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి , నాగిరెడ్డిపేట్, సిరికొండ, ఇందల్వాయి రేంజ్‌లకు చెందిన అటవీ అధికారులు సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి పులిజాడ కోసం వెతుకుతూనే ఉన్నారు. రామారెడ్డి, మాచారెడ్డి మండలాల పరిధిలోనీ అన్నారం, రెడ్డిపేట్, ఎల్లంపేట, సిరికొండ మండలంలోని తూంపల్లి, కొండాపూర్ తదితర గ్రామాల అటవీ ప్రాంతాల్లో గాలిస్తున్నారు.

ఎటువైపు వెళ్లి ఉంటుంది..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుండడం దాని ఆచూకీ లభ్యం కాకపోవడంతో పులి ఎటువైపు వెళ్లి ఉంటుందనే దానిపైనే సర్వత్రా చర్చ సాగుతోంది. ఈ అటవీ ప్రాంతంలో పులి వేటాడేందుకు అనువైన జంతువులు దుప్పులు, సాంబార్, జింకలు, నీల్‌గావు, అడవి పందులు ఉన్నాయి. వీటిని వేటాడుతూ పెద్దపులి ఇక్కడే ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. పెద్దపులి స్థిరంగా ఒకచోట ఉండదని.. అది ప్రతిరోజు 20 నుంచి 25 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని చెబుతున్నారు.

దారి తప్పిందా.. తోడు కోసం వచ్చిందా..!

సరిహద్దు అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులి మహారాష్ట్రలోని కవ్వాల్ నుంచి దారి తప్పి వచ్చిందా... తోడు కోసం వచ్చిందా అనే దానిపై చర్చ సాగుతోంది. సాధారణంగా పులి అది సంచరించే ప్రాంతాన్ని వదిలి ఇతర ప్రాంతాల్లో ఒంటరిగా తిరుగుతుందంటే.. తోడు కోసం వెళ్లిందని భావిస్తారు. నిజామాబాద్, కామారెడ్డి అటవీ ప్రాంతాల్లో పులులే లేకపోవడంతో వచ్చిన పెద్దపులి ఎటువైపు వెళుతుందనేది ఆసక్తిగా మారింది.

జనావాసంలోకి చిరుతలు..

ఉమ్మడి జిల్లాల పరిధిలో సుమారు 60కి పైగానే చిరుతలు ఉన్నట్లు అటవీశాఖ రికార్డులు చెబుతున్నాయి. నిజామాబాద్ జిల్లా పరిధిలో 35, కామారెడ్డి జిల్లాలో 25 వరకు చిరుతలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. నిజామాబాద్ నగర శివారులోని నాగారం సమీపంలో ఇటీవల చిరుత సంచరించడం గుర్తించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం స్కూల్ తండాలో పెద్దపులి సంచరిస్తుందని అటవీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. ఆ కెమెరాల్లో చిరుత ఆవు కళేబరాలను ఎత్తుకెళ్తున్నట్లు రికార్డు అయింది. లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, రాజంపేట, సిరికొండ, ఇందల్వాయి, కమ్మర్పల్లి మండలాల అటవీ ప్రాంతంలో ఇటీవల చిరుతలు ఆవులు, మేకల, గొర్ల మందలపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయి.

పులి, చిరుతకు తేడా..

పెద్దపులి పరిమాణం పెద్దదిగా ఉంటుంది. పొడవు 9 నుంచి 12 అడుగుల వరకు ఉంటుంది. బరువు సగటుగా 150-300 కిలోలు. శరీరంపై నలుపు రేఖలతో కూడిన నారింజ రంగు చర్మం ఉంటుంది. ముఖం పెద్దదిగా, పిడికిలి వంటి తలతో ఉంటుంది. ఎక్కువగా దట్టమైన అడవుల్లో, జలాశయాల దగ్గర నివసిస్తుంది. పులి గర్జన చాలా శక్తివంతంగా ఉంటుంది. పెద్ద జంతువులైన నీలుగా, సాంబార్, దుప్పి, జింకలు తదితర పెద్ద జంతువులను వేటాడుతుంది. చిరుత పులి పరిమాణం చిన్నదిగా ఉంటుంది. పొడవు సుమారు 6 నుంచి 8 అడుగులు, బరువు సగటుగా 40-70 కిలోలు. చిరుత చర్మంపై చుక్కలు, మచ్చలుంటాయి. చిరుత ముఖం చిన్నగా ఉంటుంది, కన్నులు పెద్దగా కనిపిస్తాయి. చిరుత గర్జించదు, గర్జింపును బదులుగా గుర్రు శబ్దం చేస్తుంది. చిన్న జంతువులు, పక్షులు, జింకలు, కుందేళ్లు, అడవి పందులు కొన్నిసార్లు కుక్కలను వేటాడుతోంది.



పులి ఉనికిని కచ్చితంగా చెప్పలేం..

జిల్లాలోని అటవీ ప్రాంతంలో గత వారం రోజుల నుంచి పెద్దపులి ఆనవాళ్లు కనిపించలేదు. అది ఉన్నదా, వెళ్లిపోయిందా అనే దానిపై స్పష్టత లేదు. సరిహద్దు అటవీ ప్రాంతాలైన రామారెడ్డి ,మాచారెడ్డి, సిరికొండ, సిరిసిల్ల రేంజ్ పరిధిలోనే పెద్దపులి ఉండవచ్చు. పెద్దపులి ఆచూకీ కోసం గత కొన్ని రోజులుగా ఆపరేషన్ టైగర్ కొనసాగిస్తున్నాం. అటవీ ప్రాంతాల్లో ట్రేసింగ్ కెమెరాలను ఏర్పాటు చేసి, పెట్రోలింగ్ బృందాలు గుర్తించే పనిలో ఉన్నాయి. మహారాష్ట్ర, కవ్వాల్ మీదుగా రాష్ట్రంలోనీ అటవీ ప్రాంతాల్లో పెద్దపులి ఎస్12 గత ఐదు నెలలుగా ప్రయాణం చేస్తోంది.

\- నిఖిత, జిల్లా అటవీ శాఖ అధికారి, కామారెడ్డి

చుక్కాపూర్ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ హుండీ లెక్కింపు

మాచారెడ్డి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో దేవాదాయశాఖ పరిశీలకురాలు కమల సమక్షంలో ఆలయ హుండీలను శనివారం లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీధర్‌రావు మాట్లాడుతూ రెండు నెలలకు గాను 8 హుండీలను లెక్కించగా రూ.2,01,325లు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


చుక్కాపూర్ ఆలయంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

రోడ్డుపై చిరుత.. ప్రజల భయాందోళన

గాంధారి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతాయిపల్లి, కొండాపూర్ వెళ్లే రహదారిపై శనివారం సాయంత్రం చిరుత దాటుతూ కనిపంచడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు ఆ చిరుతను చూసి ఆగిపోయారు. వెంటనే చిరుత వెళ్తున్న ఫొటోలను తీశారు. చుట్టుపక్కల ఉన్న వ్యవసాయదారులు పొలం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో చిరుత ఉందని తెలియగానే భయాందోళనకు గురయ్యారు. సీతాయిపల్లి గ్రామం నుండి కొండాపూర్, లింగంపేట్‌కు ఈ ప్రధాన రహదారి గుండానే వెళ్తారు. అయితే ఇటీవల చిరుత కనిపించడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని రైతులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. చుట్టూ అటవీ ప్రాంతం కావడంతో మేకలు, పశువులను కాపరులు మేపడానికి ఈ అడవికే వెళ్తుంటారు. చిరుత సంచరిస్తుందని తెలియడంతో మేకల, పశువుల కాపరులు భయాందోళనకు గురవుతున్నారు. చుట్టూ గ్రామాల వారికి సమాచారం అందివ్వడంతో అక్కడికి వెళ్లి చూసే సరికి చిరుత రోడ్డు దాటుకుంటూ అటవీప్రాంతంలోకి వెళ్లిపోయిందని ప్రజలు తెలిపారు. అటవీ అధికారులు చిరుతను బంధించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

కాలేజీ పిల్లల కోసం బస్సులు నడపాలి

▸▸ ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి

నిజాంసాగర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులు నడపాలని కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మండలకేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలకు మల్లూరు, వడ్డేపల్లి, అచ్చంపేట, నర్సింగరావుపల్లి, మాగి సుల్తాన్‌నగర్, గ్రామాలతో పాటు మహమ్మద్ నగర్, కోమలంచ, గాలిపూర్, కొత్తబాదిలో నుండి జూనియర్ కళాశాలకు విద్యాభ్యాసం కోసం విద్యార్థులు వస్తూ ఉంటాడు. బాన్సువాడ డిపో అధికారులు పాఠశాల విద్యార్థి విద్యార్థుల కోసం బస్సులు నడుపుతూనే ఉంది. కానీ ఈ బస్సులు సమయపాలన పాటించకపోవడంతో కళాశాలకు ఆలస్యంగా వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు విద్యార్థులు వాపోతున్నారు. బాన్సువాడ డిపో నుంచి నడుపుతున్న మల్లూరు - పిట్లం నిజాంసాగర్ - మాసంపల్లి బస్సులు మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థుల కోసం బ స్సులు నడుపుతున్నప్పటికీ ఈ బస్సులు సమయపాలన పాటించడం లేదు. దీంతో పాఠశాల కళాశాల విద్యార్థులు సమయానికి హాజరు కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి పిట్లం మల్లూరు బాన్సువాడ - నిజాంసాగర్, శంకరంపేట్ - నిజాంసాగర్ రూట్లలో అదనంగా కాలేజీ విద్యార్థి విద్యార్థుల కోసం బస్సులు నడపాల్సిన అవసరం ఉందన్నారు.


నిజాంసాగర్ నుంచి మాసాన్‌పల్లికి వెళుతున్న బడి పిల్లల బస్సు ఇది

ఈత మొక్కల పంపిణీ


ఈత మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు

పెద్దకొడపగల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో శనివారం బిచ్కుంద ఎక్సైజ్ అధికారులు ఈత మొక్కలు పంపిణీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన గౌడ కులస్థులకు ఎక్సైజ్ అధికారులు ఈత మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన కల్లు అందించాలనే ఉద్దేశంతో గౌడ కులస్థులకు ఈత మొక్కలు పంపిణీ చేశామన్నారు. గతంలో కూడా ఈ గ్రామంలో ఈత మొక్కలు నాటారని, ప్రస్తుతం ఈ చెట్ల ద్వారా స్వచ్ఛమైన కల్లు వస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో స్వచ్ఛమైన కల్లును ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఈత మొక్కలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నగేష్, గ్రామస్థులు షైమద్ పాల్గొన్నారు.

విద్యుత్‌పై రైతులకు అవగాహన

రాజంపేట, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌కు చెందిన సంబందిత అధికారులు రైతులు పొలం బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యుత్ వినియోగం పై రైతులకు ఏఈ నామ్‌దేవ్ అవగాహన కల్పించారు. గ్రామంలో రైతులు విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

కోటగిరి దామర చెరువు షట్టర్ ధ్వంసం


కోటగిరి దామర చెరువు నీరు వృథా అవుతున్న దృశ్యం


వృథా అవుతున్న నీటిని పరిశీలిస్తున్న రైతులు

▸▸ వృథా అవుతున్న సాగునీరు

▸▸ అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు

కోటగిరి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని దామర చెరువు తూము షట్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో చెరువులో నీరంత వృథా అవుతోంది. చెరువు ఆయకట్టు కింద సుమారు 40 ఎకరాలకు పైగా సాగుభూమి ఉంది.. శనివారం ఉదయం రైతులు తమ పంట పొలాల వైపు వెళ్లగా చెరువు నీరు వృథా అవుతుండడాన్ని రైతులు గమనించారు. ఈ విషయమై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల నిజాంసాగర్ నీటిని విడుదల చేయడంతో పాటు కురిసిన వర్షాలకు చెరువు పూర్తిగా నిండింది. ఈ చెరువు నిండిపోవడంతో పైభాగంలో ఉన్న పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయి. చెరువుపైభాగంలో ఉన్న రైతులే తూము షట్టర్‌ను ధ్వంసం చేసి చోరీ చేసినట్లు రైతులు అనుమానించారు. సంఘటన స్థలానికి ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ చేరుకుని తూమును పరిశీలించారు. అప్పటికే చెరువులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో షట్టర్ ఏర్పాటు చేయడం కష్టం అవుతుందని భావించారు. నీరు తగ్గక తూము షట్టర్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. షట్టర్ లేకపోవడంతో ఐదు క్యూసెక్కుల నీరు కిందికి వృథాగా పోతుందని ఆయన తెలిపారు. సాయంత్రానికి నీటి ప్రవాహం తగ్గడంతో షట్టర్‌ను తూము పరిసరా ప్రాంతంలో కనిపించింది. గుర్తు తెలియని వ్యక్తులు దురుద్దేశంతో షట్టర్‌ను ధ్వంసం చేసి ఉంటారని ఏఈ అనుమానం వ్యక్తం చేశారు. షట్టర్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టే ప్రయత్నం చేశారు. పూర్తిస్థాయిలో షట్టర్‌ను ఏర్పాటు చేసి నీటి వృథాను అరికడతామని ఆయన పేర్కొన్నారు. పైభాగంలో ఉన్న రైతులే షట్టర్‌లను ధ్వంసం చేస్తున్నారని ఆయకట్టు రైతులు ఆరోపించారు. సమగ్ర విచారణ జరిపి చెరువు తూము షట్టర్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

▸▸ అర్ధంతరంగా నిలిచిన పనులు

▸▸ ఇబ్బందుల్లో చిన్నారులు

▸▸ పట్టించుకోని అధికారులు

నసురుల్లాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నస్రుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. గతంలో ప్రతీ అంగన్‌వాడీ కేంద్రానికి లక్షలు కేటాయించి భవన నిర్మాణాలు ప్రారంభించాలని నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో అప్పటి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అందులో భాగంగానే నస్రులాబాద్ మండలంలోని లింగంపల్లి తండా. రాముల గుట్ట తండా, ఫకీరా నాయక్ తండ గ్రామాల్లో సైతం నూతన అంగన్‌వాడీ బిల్డింగ్‌లను ప్రారంభించారు. కాని అధికారుల పర్యావేక్షణ లోపంతో కేవలం బేస్మెంట్ స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. దీనితో శిథిలావస్థలో ఉన్న గదులను చిన్నచిన్న ఇరుకు గదులు ఉన్న రేకులలో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు.


ఫకీరానాయక్ తండాలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ


ఫకీరానాయక్ తండాలో నిర్మాణ దశలోనే నిలిచిపోయిన పనులు

● ఫకీరా నాయక్ తండాలో అర్ధాంతరంగా నిలిచిన భవనం

మండలంలోని పకీరా నాయక్ తండా అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కేవలం బేస్మెంట్ నిలిచిపోయింది.. గతంలో ప్రాథమిక పాఠశాల భవనంలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగిస్తూ ఉండగా, అది పూర్తిగా శిథిలావస్థలకి చేరింది. దీంతో గ్రామంలో ఇరుకు గది అయినా రేకుల షెడ్డులోకి చిన్నారులను మార్చి అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వర్షాకాలనికి అది సైతం కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళనకు గురి అవుతున్నారు. కాగా అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపడానికి చిన్నారుల తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.


లింగంపల్లి తండాలో అద్దె భవనంలో కొనసాగుతున్న కేంద్రం

● బిల్లులు రాక పనులు ఆగిపోయాయి

మండలంలోని పకీరా నాయక్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులు ఆగిపోవడంతో ఈ విషయాన్ని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళాం. కాగా బిల్లులు రాక పోవడంతో పనులు నిలిపివేశామని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూస్తాం.

\- సౌభాగ్య, ఇన్‌చార్జి, సీడీపీవో

AJC CLASSIFIEDS

WANTED OT TECHNICIAN

WANTED OT TECHNICIAN, IP NURSING STAFF, COMPUTER OPERATOR, HOME TUITION TEACHER GRADE 5 CBSC SYLLABUS. CONTACT: 9494765660

AJZ

స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్

★ 24 గంటలు, 12 గంటలు వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్నపిల్లలను చూసుకోవడానికి & వంటపనికి, మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని ఫ్రీగ్గా లను పంపించగలము. సంప్ర: 8977263124 & 9100116067

AJW-6637

Classifieds మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

ప్రతి 4 లైన్లకు రూ. 190/-

అదనపు లైన్‌కు రూ.45/- GST 5% Extra



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

నిజామాబాద్: 99484 06282, కామారెడ్డి : 9985411453

ఈత మొక్కల పెంపకం అవసరం

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 02(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో శనివారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కలిసి సంయుక్తంగా ఈత మొక్కలు నాటారు. ఎల్లారెడ్డి ఎక్సైజ్ శాఖ సీఐ షాకీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, అందులో బాగంగా చెట్లను నాటామన్నారు. కార్యక్రమంలో రుద్రారం గ్రామపంచాయతీ కార్యదర్శి సిద్ధి రాములు, ఫీల్డ్అసిస్టెంట్ హాసన్, గీతా కార్మికులు లక్ష్మీనారాయణగౌడ్, సాయిలు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది స్రవంతి, లావణ్య పాల్గొన్నారు.

దోమకొండ : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎక్సైజ్ శాఖ దోమకొండ సీఐ మధుసూదన్‌రావు అన్నారు. దోమకొండ మండలకేంద్రంతో పాటుగా ముత్యంపేట, సంగమేశ్వర్ గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో బాగంగా శనివారం ఎక్సైజ్ శాఖ దోమకొండ ఆధ్వర్యంలో ఆయాగ్రామాల గౌడసంఘం ప్రతినిధులతో కలిసి ఈత మొక్కను నాటారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తిరుమలగౌడ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట : రాజంపేట మండలం షేర్‌శంకర్ తండా పరిధిలో వనమహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను తొలగించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఫారెస్టు సెక్షన్ ఆఫీర్ సయ్యద్ బాబా అన్నారు. షేర్ శంకర్ తండాలో మొక్కలు తొలగించిన స్థాన్ని అధికారులు శనివారం పరిశీలించారు. తండా శివారులో వనమహోత్సవంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటారు. జోగ్‌రాం గుట్టకు చెందిన కొందరు 218 మొక్కలను తొలగించినట్లు అధికారులకు ఫిర్యాదు వచ్చిందన్నారు. వారి పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి పై కేసులు నమోదు చేస్తామన్నారు.

ఐకేపీ ఏపీఎంకు ఘన సన్మానం

రామారెడ్డి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి ఐకేపీ ఏపీఎం పద్మావతి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, సీసీలు దుర్గాదాస్, ప్రతాప్, శ్రీనివాస్, భూమాగౌడ్, మండల అధ్యక్షుడు, కంప్యూటర్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

రామారెడ్డి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని రామారెడ్డి ఎంపీడీవో నాగేశ్వర్ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం ఉప్పల్వాయి, పోసానిపేట్, గిద్ద తదితర గ్రామంలో శనివారం ఎంపీడీవో నాగేశ్వర్ పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, రాజకీయ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

లింగంపేట, అగస్ట్ 2 (ఆంధ్రజ్యోతి) : పీఎం కిసాన్ 20వ విడత డబ్బులను శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతుల ఖాతాల్లో జమ చేశారు. పీఎం కిసాన్ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతులతో ప్రత్యేక్ష ప్రసార కార్యక్రమాన్ని లింగంపేట రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఎ

సన్నాహాక సభను విజయవంతం చేయాలి

బీర్కూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని లక్ష్మిదేవి గార్డెన్‌లో ఈ నెల 5వ తేదీన వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను ఏర్పాటు చేస్తున్నారని, ఈ సభను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంఛార్జి మంథని సామ్యెల్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం బీర్కూర్ మండల కేంద్రంలో వికలాంగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరు అవుతున్నారని తెలిపారు. వికలాంగులు చేయూత పెన్షన్ దారులంతా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల నాయకులు కుమ్మరి సాయిలు, ఎండీ రియాజ్, నారం బాషెట్టి, అరిగె అశోక్, గంగారాం, ఎండి హైమద్, భైరాపూర్. సాయిలు, బూతుపల్లి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

బీర్కూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డ నల్లజేరు జ్యోతిని ప్రేమ పేరుతో మోసం చేసిన నర్రా సాయిలు అనే నాయకున్ని వెంటనే అరెస్టు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన బీర్కూర్ మండల కేంద్రంలోని నల్లజేరు జ్యోతి ఇంటికి వచ్చారు. ఆమెతో మాట్లాడి, ఆమెకు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నర్ర సాయిలు అనే వ్యక్తి , జ్యోతి మైనర్ గా ఉన్నప్పుడు ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి, మోసం చేసి వివాహం చేసుకున్నాడని తెలిపారు. ఒక బాబు పుట్టాక ఇప్పుడు ఆమెను వదిలించుకోవాలని చూస్తున్నాడని విమర్శించారు. ఇటీవల జ్యోతిని కులం పేరుతో దూషించారని, ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కూడా అయ్యిందని చెప్పాడు. కేసు నమోదై పది రోజులైనా ఇప్పటి వరకు వారిపై పోలీసులు చర్య తీసుకోకపోవడం అన్యాయమని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దారం గంగారాం, మెక్క శివరాజ్, బొజ్జ సాయిలు, తదితరులు ఉన్నారు.

పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దు

భిక్కనూరు, ఆగష్టు 02(ఆంధ్రజ్యోతి): పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఆర్‌డీవో సురేందర్ అన్నారు. శనివారం భిక్కనూరు పోస్టాఫీసు వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని డీఆర్‌డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసు సిబ్బంది పింఛన్ లబ్దిదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, పింఛన్‌దారులు సైతం సిబ్బందికి సహకరించాలన్నారు. ఐరిష్ తీసుకోవడంలో కొంత ఆలస్యం జరుగుతున్న సకాలంలో పింఛన్‌దారులందరికి పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, భిక్కనూరు సబ్‌పోస్టుమాస్టర్ శివాజీ నాయక్ రాథోడ్, సీసీ శ్రీనివాస్, పోస్టాఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మిక వృత్తిని కాపాడుదాం

నసురుల్లాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గీత కార్మిక వృత్తిని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకోవాలని జిల్లా గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకయ్య గౌడ్ అన్నారు. నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన గీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అమరుల యదిలో భాగంగా సామాజిక యాత్ర కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆగస్టు 2 నుండి 18 వరకు సాగే ఈ యాత్రలో గీతనల యూనిటీని రాష్ట్ర ప్రభుత్వానికి చాటుతమని అన్నారు.. అనంతరం రాష్ట్రం ప్రభుత్వం గౌడ్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మైసగౌడ్, వెంకట్ గౌడ్, యాదగిరి గౌడ్, నరసింహులు గౌడ్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడ కులస్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

● ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిరూరల్, ఆగస్టు 02 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకాల సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అదేశించారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న విదానాలను పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మధ్యాహ్న బోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈవోలు, కాంప్లెక్స్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కామారెడ్డి పట్టణంలోని మీది గడ్డ మున్నూరు కాపు సంఘం షెడ్ నిర్మాణానికి, ఇతర పనులకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే తన స్వంత నిధులతో సంఘం భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

బాధితుల పట్ల గౌరవంగా ఉండాలి

● ఎస్పీ రాజేష్‌చంద్ర


పార్కు ఎదుట మొక్క నాటుతున్న ఎస్పీ

ఎల్లారెడ్డి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్‌పార్కును ప్రారంభించారు. అనంతరం ఆవరణలో మొక్క నాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు . స్టేషన్‌లో రిసిప్షనిస్ట్, టెక్నికల్ రూమ్, రికార్డులను పరిశీలించి స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయో ఎస్సై మహేష్‌ని అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్‌లో ఉంచకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి, ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఆవిష్కరించిన ఎస్పీ

ఎల్లారెడ్డిరూరల్ : మండల పరిదిలోని పెద్దారెడ్డి గ్రామంలో 12 కమ్యూనిటీ సీసీ కెమెరాలను శనివారం జిల్లా ఎస్పీ రాజేష్‌చంద్ర స్వయంగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరస్థులను పట్టుకోవడానికి కీలకంగా పనిచేస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి, ఎస్సై మహేష్, పోలీసుల సిబ్బంది, పెద్దారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ సంతోష్ పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి ఇన్సూరెన్స్ అందజేత

మద్నూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలో అకస్మాత్తుగా మృతిచెందిన రైతు కుటుంబాలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద రెండు లక్షల చొప్పున ఇన్సూరెన్స్ నిధులను జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ రామ్‌పటేల్ శనివారం అందజేశారు. మృతిచెందిన పెద్ద ఎక్లారా గ్రామ రైతు ముద్ద వర కైలాష్, మద్నూర్ రైతు అనూష బాయ్ నామినీలకు మండల కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు.

యూరియా అందుబాటులో ఉంచాలి

నసురుల్లాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రైతులందరికీ యూరియా అందుబాటులో ఉంచాలని తహసీల్దార్ సువర్ణ అన్నారు. శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సై, మండల వ్యవసాయ శాఖ అధికారిణితో కలిసి మండల కేంద్రంలోని గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె వెంట ఎస్సై రాఘవేంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారిణి భవాని, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

'కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

బాన్సువాడటౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భోజన కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్ష శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అంజవ్వ , సుజాత , నాగమణి , లక్ష్మీ , నజీమాబి , సోఫియాబేగం , సాయిలున్నారు.

రేషన్ కార్డులు పంపిణీ చేసిన నాయకులు

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంజనీ గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్నదని గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్, డాక్టర్ సంజీవ్, సాయాగౌడ్, నాందేవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మద్నూర్ మండల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పరమేష్ పటేల్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీ కాంతరావు ఆదేశాలు మేరకు గ్రామ గ్రామాన కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. శనివారం మండలంలోని మోఘ గ్రామంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సోయా పంటపై లద్దె పురుగు

మద్నూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తడి హిప్పర్గ, సొనాల, వాడిఫతేపూర్ గ్రామాల సోయాబీన్ పంటలను ఏరువాక శాస్త్రవేత్త అనిల్ రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సోయాబీన్ పంటపై పొగాకు లద్దెపురుగు వేరు కుళ్ళు తెగులు గమనించి రైతుల కునివారణ చర్యలను సూచించారు. లద్దె పురుగు నివారణకు 1.65 ఎంఎల్ నివాల్యురాన్ 5.25 శాతం ప్లస్ ఇమమెక్టిన్ బెంజాయోట్ 0.9 శాతం లేదా 0.3 ఎంఎల్ క్లోరాంట్రీనిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

కలెక్టర్ దంపతుల పూజలు

రామారెడ్డి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామ అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి శనివారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ పంతులు గణేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ లచ్చిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు, పంతుళ్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కొత్త విద్యా సంవత్సరానికి గాను బేగంపేట్, రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకవ తరగతి ఇంగ్లీష్ మీడియం ఎస్టీ విద్యార్థులకు ప్రవేశాల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీకి చెందిన ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలకు స్కూల్‌లో ప్రవేశపొందాలనుకే వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఏపీఎంగా రవీందర్ బాధ్యతల స్వీకరణ

మాచారెడ్డి , ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి ఐకేపీ ఏపీఎంగా పప్పుల రవీందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మాచారెడ్డి ఏపీఎంగా ఇదివరకు పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై కామారెడ్డి మండల సమాఖ్యకు ఏపీఎంగా వెళ్లారు. దీంతో ఆయనను మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేసి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, ప్రతినిధులు, వివోఏ జిల్లా అధ్యక్షుడు వివరాం నాయక్, మాచారెడ్డి మండల అధ్యక్షుడు కిషోర్, వీవోఏలు భాస్కర్ నాయక్, హరిత, రాజేశ్వరీ, మమత, రాధిక, మౌనిక, స్రవంతి, భాగ్య, రాధిక, సువర్ణ, రేణుకా, లక్ష్మీ, రామలక్ష్మీ, శ్రీలత, సంధ్య, కళ్యానీ, విజయ పద్మ, స్రవంతి పాల్గొన్నారు.

షబ్బీర్ అలీకి రాజ్యాంగ సంపుటిక అందజేత

కామారెడ్డి రూరల్, ఆగస్టు 02 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి రాజ్యాంగ సంపుటికను శనివారం జిల్లా యువజన నాయకుడు సందీప్ బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకారణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు ముఖ్యం

● కామారెడ్డి శిశుసంక్షేమ అధికారి ప్రమీల

భిక్కనూరు, ఆగష్టు 02(ఆంధ్రజ్యోతి): బిడ్డకు తల్లిపాలు ఎంతో ముఖ్యమని కామారెడ్డి శిశుసంక్షేమ అధికారిణీ ప్రమీల అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పాత హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శిశుసంక్షేమ అధికారిణీ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలను తప్ప ఏ ఇతర పదార్థాలను తాగించవద్దన్నారు. అనంతరం తల్లిపాల విశిష్ఠతను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంగ, అరుణ, అంగన్‌వాడీ సిబ్బంది సునీత పాల్గొన్నారు.

మద్నూర్ : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్‌వాడి టీచర్ సచ్చిత బాలింతలకు, గర్భిణీలకు, తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవంలో భాగంగా డోంగ్లి మండలంలోని హసన్ టాక్లి అంగనవాడి కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు శనివారం తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గంగామణి తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం ఐసీడీఎస్ అధికారులు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గౌరీ, గౌతమి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

బాన్సువాడ రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామ శివారులోని వరి పంటలను శనివారం వ్యవసాయ అధికారిణీ అరుణ పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏవో ఫైజుల్ల, ఏఈవో రాణీ, కుమ్మరి రాజు, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఫుడ్‌కమిషన్ చెర్మన్‌కు పరామర్శ

భిక్కనూరు, ఆగష్టు 02(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డిని శనివారం మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో జనగామ కావీరెడ్డి, తిప్పాపూర్ విండో మాజీ చైర్మన్ నర్సారెడ్డి, రామేశ్వర్‌పల్లి పాలకేంద్రం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలి

తాడ్వాయి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంకు హాజరుకావాలని సాంకేతిక సహాయకుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు స్వామి పాల్గొన్నారు.

దోస్త్ మేరా దోస్త్

(5వ పేజీ తరువాయి)

పదేళ్లుగా స్నేహితులుగా ఉన్నాం

● స్వప్న, రత్నమాల, పిట్లం, పెద్దకొడప్‌గల్

గత 10 సంవత్సరాలుగా స్నేహితులుగా ఉన్నాం. పాఠశాలలో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు క్లాస్‌మెట్స్. ఇద్దరం వైద్యశాఖలో ఏఎన్ఎమ్‌లుగా పని చేస్తున్నాం. మా ఇద్దరి ఆలోచన ధోరణి ఒకేలా ఉంటుంది. ఏ సమస్య తలెత్తినా ఇద్దరం కలిసి పరిష్కారం కోసం సమష్టిగా ప్రయత్నిస్తాం. మా స్నేహ బంధం కలకాలం ఇలాగే కొనసాగాలని ప్రార్థిస్తున్నాం.

పాఠశాల నుంచి మిత్రులుగా ఉన్నాం

● విజయలక్ష్మి, బాన్సువాడ

మేము పది మంది స్నేహితులం. మా స్నేహం పాఠశాల స్థాయి నుంచి కొనసాగుతుంది. స్నేహితుల మధ్య స్వార్థం ఉండకుండా ప్రతీపని కలిసిమెలిసిగా చేసుకోవాలి. ప్రస్తుత కాలంలో స్వార్థమైన స్నేహ పరిచయాలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా కొన్ని రోజుల తరువాత విడిపోతున్నారు.

పరిష్కార మార్గాలు లభిస్తాయి

● శ్రీనివాస్, విఠల్‌రెడ్డి, దోమకొండ

మా ఇద్దరిలో ఎవరికి బాధ వచ్చినా ఒకరిబాధను ఒకరుఅర్థం చేసుకొని పరిష్కారానికి ఆలోచిస్తుంటాం. గత 10 సంవత్సరాలుగా తాము స్నేహితులుగా ఉంటున్నాం. మా మధ్య ఇప్పటి వరకు ఎలాంటి విభేదాలు రాలేవు. స్నేహితుల మధ్య ఉండాల్సింది అర్థం చేసుకునే లక్షణం. కొందరు స్నేహితుల మధ్య అనుమానాలు చాలా ఉంటాయి. ఫలితంగా వారిలో చెడు ఆలోచనలు కలిగి విడిపోవడానికి నిర్ణయాలు తీసుకుంటారు. అలాంటి స్నేహాలు మంచిది కాదు.

సోదర బంధం కంటే ఉన్నతమైంది

● శశికాంత్, అశోక్, బీర్కూర్

స్నేహమనేది సోదర బంధం కంటే ఉన్నతమైంది. ఓ దశలో అన్నదమ్ముల మధ్య విబేధాలు రావచ్చు కాని ఇద్దరు స్నేహితుల మధ్య సమస్యలు రావడం చాలా అరుదు. కష్టసుఖాల్లో రక్త సంబంధీకులు పాలు పంచుకోకపోయినా మంచి స్నేహితుడు మాత్రం వెన్నంటే ఉంటాడు. మా ఇద్దరి బంధం గత 12 సంవత్సరాలుగా ఇలాంటి అనుబంధంతోనే కొనసాగుతోంది.

స్నేహం విడిపోవద్దు

● కళ్యాణ్, వినయ్, కామారెడ్డి

మా మధ్య స్నేహం విడిపోకుండా ఒకరి బాధలను ఒకరం పంచుకుంటాం. బయటి స్నేహితులుగా కాకుండా మంచి కుటుంబ మిత్రులుగా కలిసిమెలిసి ఉంటాం. పండగలకు ఒకరికొకరం ఆహ్వానించుకుంటాం. తీరిక సమయాల్లో తామే కాలయాపన చేయకుండా కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడుపుతాం. మా ఇద్దరి మధ్య స్నేహం వెలకట్టలేనిది.

రక్త సంబంధం కంటే గొప్పది

● సంతోష్, తిరుపతి, కామారెడ్డి

రక్తసంబంధం కంటే స్నేహ బంధం గొప్పది. మంచి అయినా, చెడు అయినా ముందు స్నేహితులు గుర్తుకొస్తారు. కుటుంబ సభ్యులతో చర్చించని విషయాలను మనుషులోని మంచి చెడులను ఆత్మీయంగా ఉండే స్నేహితులతో చెప్పుకుంటే మనిషిలోని సగం బరువు దిగిపోతుంది.

30 సంవత్సరాల నుంచి స్నేహితులం..

● సృజన, దీక్షిత స్నేహితులు

:మేమిద్దరం గత 30 సంవత్సరాల నుంచి మంచి స్నేహితులం. హైదరాబాద్‌లో కలసి చదువుకున్నాము. ఇద్దరం వైద్యులుగా స్థిరపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు చేస్తున్నాం. అయితే గతంలో తాను దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రి(సీహెచ్‌సీ)లో విధులు నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం పై చదువుల కోరకై హైదారాబాద్‌లో ఉంటు ఉన్నత చదువులు చదువుతున్నాను.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

పల్వంచ, ఆగష్టు 02(ఆంధ్రజ్యోతి): రైతులందరూ విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని పల్వంచ ఏవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం పల్వంచ మండలకేంద్రంలోని రైతువేదికలో పీఎం కిసాన్ 20వ విడత నిధుల విడుదల సందర్భంగా పీఎం కిసాన్ ఉత్సవ్ దివాస్ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ వారణాసీలో కిసాన్ నిధుల విడుదల సందర్భంగా చేసిన ప్రసంగాన్ని డీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలోని రైతువేదికలో శనివారం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందజేసిన పీఎం కిసాన్ 20వ విడుత నిధుల పంపిణీ కార్యక్రమంలో బాగంగా దేశ ప్రధాని ప్రసంగాన్ని కార్పొరేషన్ చైర్మన్ కాసులబాల్‌రాజు రైతులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, ఏవో ఫైజుల్ల, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం, ఏఈవో రాణి, బోడ భాస్కర్, కుమ్మరి రాజు, అందె రమేష్, లక్ష్మాగౌడ్, బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి, సాయిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అంటేనే రైతు పక్షపాతి

భిక్కనూరు/దోమకొండ/నసురుల్లాబాద్ ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ అంటేనే రైతుపక్షపాతి అని బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ అన్నారు. కార్యక్రమంలో ఎఈవో వినోద్, మండలంలోని ఆయాగ్రామాల బీజేపీ నాయకులు జైపాల్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, నర్సారెడ్డి, వసంత్‌రెడ్డి, బాల్‌లింగం, సాయిరెడ్డి పాల్గొన్నారు.

దోమకొండ: మండలకేంద్రంలోని రైతువేదికలో పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని శనివారం రైతులు, బీజేపీ నాయకులు వర్చ్యువల్‌గా వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దూరు భూపాల్రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, కంది మనోజ్‌కుమార్, తిప్పాపురం రవి, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సమయానికి పీఎం కిసాన్ సంబంధించిన విడుదల చేసిందని జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు అన్నారు. శనివారం మీర్జాపూర్ గ్రామంలో గల రైతు వేదికలో పిఎం కిసాన్ సామాన్ నిధి 20వ నిధుల విడుదల కార్యక్రమాన్ని లైవ్ లో రైతులతో కలిసి వీక్షించారు.. అనంతరం నూతనంగా మిర్జాపూర్ క్లస్టర్‌కు వచ్చిన ఏఈఓ గ్రీష్మను సన్మానించారు. కార్యక్రమంలో కందిమల్లే సంసురి శ్రీనివాస్ పర్వయ్య గోపి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజు

బాన్సువాడ రూరల్, ఆగష్టు 2(ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజు అన్నారు. శనివారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో ప్రభుత్వంతో లబ్దిదారులకు మంజూరైనా రేషన్‌కార్డులను ఆయన స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అందజేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగారం, నాయకులు లక్ష్మాగౌడ్, కుమ్మరి రాజు, అందె రమేష్, సాయిలు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడటౌన్ : నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న పాదయాత్రలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొన్నారు.


తాడ్కోల్‌లో రేషన్‌కార్డులను అందజేస్తున్న దృశ్యం

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

థియేటర్	సినిమా
దర్శన్	సార్ మేడమ్
ప్రియా 70	హరిహర వీరమల్లు
ప్రియా 35	మహావతర్ నరసింహ

బాన్సువాడ

థియేటర్	సినిమా
మహేశ్వరి	కింగ్‌డమ్
వెంకటేశ్వర	కొత్తపల్లిలో ఒకప్పుడు

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

